05ATP17_05ATP17.qxd 17-09-2025 PM 11:46 Page 1



## యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు



యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

అరటి పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని హెచ్ఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రమణ్యం రైతులకు తెలియచేశారు. బుధవారం మండలంలో వెన్నపూసపల్లి గ్రామంలో అరటిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటిలో వచ్చే దుంప కుళ్ళు తెగులుకు బ్లీచింగ్ పౌడర్ 25 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్ల వద్ద పోసి తడపాలని, దీంతో పాటు స్ట్రెప్టోసైక్లిన్ 0.3 గ్రాములతో తడపాలని నెమటోడ్ వల్ల వేర్లు మీద మచ్చలు బోడి పలు వస్తాయని వీటికి లింగాకర్శక పంట బంతి వేసుకోవాలి అదేవిదంగా వెలుం ప్రైమ్ లేదా రెమిట్డ్ 200 ఎంఎల్ 200 లీటర్ నీటికి కలిపి డ్రిప్ ద్వారా పంపాలన్నారు. అలాగే సిగటోక తెగులుకు డిఎం-45 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. తెగులు ఎక్కువగా ఉంటే కీలోన్ ఆయిల్ 5 ఎంఎల్ +స్కోర్ 0.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయడం వలన తెగులును నివారించవచ్చని వివరించారు. అలాగే ఫ్రూట్ కేర్ యాక్టివిటీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నార్పల హెచ్ఓ నెట్టికంతయ్య. హెచ్ఇఒ రామాంజనేయులు, విహెచ్ఏ కార్తీక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన నిరసన

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆంధ్రప్రదేశ్ పవర్ జాక్ పిలుపు మేరకు మూడవ రోజు జిల్లా కేంద్రంలోని ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం ముందు బుధవారం భోజన విరామ సమయంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఇపిఎఫ్ టు జిపిఎఫ్ వెంటనే అమలు చేయాలని, కొత్త సర్వీస్ రూల్స్ వెంటనే నిలిపివేయాలని, కాంట్రాక్టర్ కార్మికులను రెగ్యులర్ చెయ్యాలని, తదితర డిమాండ్లతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ జాక్ నాయకులు రమణ, హర్షస్వామి, ప్రహల్లాదాచారి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మంజు, పుట్లూరు నాగార్జున, అమర్నాథ్‌రెడ్డి, పావురాల శీనయ్య, కత్రిమల నజీర్, ఎండి వెంకటేష్, రమేష్, రవిచంద్రరెడ్డి, గుత్తి లక్ష్మణ్, సునీల్ రాయల్, నాగేంద్ర, పుట్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, లచ్చి, మురళి, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కడవకల్లు గ్రామానికి చెందిన మాచర్ల దావీదు, భార్య, పెద్ద కుమారుడు సాల్మన్, కోడలు సుజాత, మనవడు ఎఫ్రాయిము పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తమ మనవడుకు పెద్దల ఆశీస్సులు ఉండాలని, ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని, పెద్దలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కుమారుడు రవితేజ, కుమార్తె దివ్య, స్వప్న, మనవళ్లు, మనవరాలు, బంధువులు పాల్గొన్నారు. ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఎఫ్రాయిముకు శుభాకాంక్షలు తెలియచేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పిఆర్‌సి కమీషన్ వెంటనే వేసి ఐఆర్ ప్రకటించాలి

- పిఆర్‌టియు డిమాండ్



పిఆర్‌టియు సంఘం సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన అనేక ఆర్థిక బకాయిలు చాలా కాలం నుండి వాయిదా వేస్తూ వస్తోందని, ఉద్యోగుల కు పిఆర్సి ఇవ్వడానికి కమీషన్ ఏర్పాటు చేయకుండా చాలా కాలంగా కొనసాగిస్తోందని, కరువు భత్యం ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని బుధవారం పిఆర్‌టియు సంఘం సభ్యులు తెలిపారు. పిఆర్సి ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటీరియర్ రిలీఫ్ ఇవ్వడం ఆనవాయితీ, కానీ ఇంతవరకు ఐఆర్ కూడ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే ఇవ్వాలని పిఆర్‌టియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎల్‌వి కేశవనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, రఘురామయ్య, నాయకులు షేక్షావలి, రామాంజనేయులు, హనుమంతనాయుడు, ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాటైన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం

**అమడగూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

అమడుగురు మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాల కూడలి వద్ద మండల బలిజ సంఘం నాయకులు ఆధ్వర్యంలో బుధవారం నాడు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహనీయులైన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలిసి సంఘం అధ్యక్షులు మీసేవ గోపాల్, బిజెపి సీనియర్ నాయకులు ఐ.రాము, మేకల శ్రీనివాసులు, వేమనారాయణ, దేశాయి జయచంద్రరెడ్డి, దొడ్డం నరసింహామూర్తి, రఘునాథరెడ్డి, సురేందర్‌రెడ్డి, గంగులప్ప, వుత్తప్ప, సప్తె రమేష్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

## వైఎస్ జగన్‌ను కలిసిన విఆర్ రామిరెడ్డి



జగన్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న విఆర్ రామిరెడ్డి

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తాడేపల్లి వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం తాడిపత్రి మాజీ వైసిపి ఇన్‌చార్జ్ విఆర్ రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తదితర అంశాలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విఆర్ రామిరెడ్డితో చర్చించినట్లు విఆర్ తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రాఘవేంద్రకాలనీ, జగనన్న కాలనీ, చిన్న వేపమానువీధిలో బుధవారం జనసేన పార్టీ మండల కన్వీనర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా రూపొందించిన స్మార్ట్ కార్డులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావచ్చన్నారు. జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చారన్నారు. పౌరసరఫరా విధానాల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మార్పులను కూటమి ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాకీర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గుండ్ల శివ, మదుఆచారి, నాగభూషణం, రాజేష్, జనసైనికులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం ప్రారంభం



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టిన రోజు సందర్భంగా మండంలలోని దిగువపల్లి సచివాలయంలో బుధవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీవరకు మహిళల ఆరోగ్యపై భద్రత మరియు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఆడ బిడ్డల ఆరోగ్యం, రక్తహీనత తల్లి శిశువు సంరక్షణ, పోషక ఆహారము క్వాలిటీ ఫుడ్, గర్భిణీ స్త్రీలు, బాలింతలపై పోషణ అవగాహన ఆరోగ్య అవగాహన, పరిసరాల పరిశుభ్రత తెలియ చేయడము, మానసిక ఆరోగ్యం కాన్సిలింగ్ తెలియచేయడం, రక్తహీనత హిమోగ్లోబిన్ పరీక్ష, బరువు హెల్త్ ఎడ్యుకేషన్ తెలియచేయడం, ముఖ్యంగా 10నుండి 19 సంవత్సరాల వయసు గల అమ్మాయిలకు హిమోగ్లోబిన్ టెస్ట్ రక్త పరీక్షలు టెస్ట్ చేయడం, క్షయవ్యాధి టెస్ట్, సికిల్ సెల్ టెస్ట్ చెకప్ చేయడం ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్‌వైజర్ వి.కృష్ణమోహన్, పిహెచ్‌న్ నాగరత్నాలు, సూపర్‌వైజర్ శాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసం ప్రారంభం



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారి దేవరాజన్ రాష్ట్రీయ పోషణ మాసాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్థూలకాయం నివారణకు, చక్కెర, నూనె వినియోగం తగ్గించాలనీ, బాల్య దశ సంరక్షణ, విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం , స్థానికానికి మద్దతు, గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది సమన్వయ చర్యలు, డిజిటలీ కరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగు అని తదితర అనేక విషయాలను తెలిపారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాదని, నెల రోజులు జరిగే ఈ కార్యక్రమానికి క్యాలెండర్ ప్రకారం ప్రతిరోజు ఒక్క పని చొప్పున చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అప్పయ్య, వైద్య సిబ్బంది షబ్బీర్, షాహిదా బేగం, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు షంషాద్ బేగం, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

**అమడగూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ పిలుపుమేరకు అమడగూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రామ్‌శెట్టి వేమనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్రమోడీ 75వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కన్వీనర్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి సాధించిన ప్రగతి, స్త్రీ శిశు సంక్షేమ ఆరోగ్యం గురించి పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జి.రఘునాథ్‌రెడ్డి, ఐ.రాముదేశాయి, జయచంద్రరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఇందుకూరు సురేందర్‌రెడ్డి, తిప్పన గంగులప్ప, సందీప్, సుబ్రహ్మణ్యం, నరసింహులు, సర్పంచు షబ్బీర్, ప్రభుత్వ వైద్యాధికారి అపర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వాసుపత్రిలో గర్భవతులు, రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు పంపిణీ చేశారు.

## ఆర్డీటికి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని సర్పంచుకు వినతి




సర్పంచుకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు. సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఆర్డీటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని కోరుతూ మండలంలోని కసముద్రం సర్పంచు సద్దపల్లి శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సేవ్ ఆర్డిటి నాయకులు గంగిరెడ్డిపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ సేవలు మన ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఉన్నాయని విద్య, వైద్య, ఆరోగ్య, వ్యవసాయం, రైతులకు, గ్రామాల్లో చెక్ డ్యాంలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడం అభివృద్ధి ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో రకంగా ఆర్డిటి సంస్థ నుంచి లబ్ధి పొందడం జరిగింది కావున ఇప్పుడు ఆర్డీటికి ఫండ్స్ రాకుండా ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వము నిలిపివేయడం జరిగిందన్నారు. ఎన్ని ఉద్యమాలు, ర్యాలీలు చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఆర్డీటి నాయకులు గంగిరెడ్డిపల్లి రామాంజనేయులు, కస్సముద్రం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ 2025 కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహం పరిసర ప్రాంతాల్లో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని మొదటి రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేశారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయురారోగ్యాలతో జీవించి మరి కొన్ని సంవత్సరాల పాటు మన దేశానికి ప్రాతినిథ్యం వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, మాజీ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ చవ్వా రంగనాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, రూరల్ అధ్యక్షుడు శేషానందరెడ్డి, మాజీ పట్టణాధ్యక్షుడు యు.కృష్ణమోహన్‌రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సింగరి లక్ష్మీనారాయణ, గంగాధర్‌యాదవ్, శేషఫణి, విజయలక్ష్మి, సంజీవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహజ వనరుల సంరక్షణతోనే సుస్థిర గ్రామాభివృద్ధి సాధ్యం

-డిపిఓ నాగరాజునాయుడు, ఎఫ్.ఈ.ఎస్ ప్రతినిధి భక్తర్ వలి.



సహజ వనరుల సంరక్షణ కార్యక్రమానికి హాజరైన అధికారులు సర్పంచులు.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**

అనంతపురం జిల్లా అనంతపురం పట్టణం లో మాసినేని గ్రాండ్ హోటల్ నందు బుధవారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు,ఎఫ్.ఈ.ఎస్ సంస్థ అధికార ప్రతినిధి వలి అధ్యక్షతన ఏపీ గవర్నమెంట్ మరియు ఎఫ్.ఈ.ఎస్, సంస్థ ఆధ్వర్యంలో సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిప్యూటీ ఎంపీడీవోలకు పర్యావరణ పరిరక్షణ, జీవన ప్రమాణాలపై రెండు రోజులు చర్చాకార్యక్రమం ఏర్పాటుచేశారు, మొదటిరోజు చర్చా కార్యక్రమంలో భాగంగా డిపిఓ నాగరాజునాయుడు మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ ద్వారానే సుస్థిర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది,రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాలు పైన ఈ చర్చా వేదికలో చర్చించడం జరుగుతుందని,ఉమ్మడి వనరులు దీర్ఘకాలంలో సుస్థిరంగా రక్షించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని,ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాభివృద్ధికి పాల్పడాలనిపిలుపునిచ్చారు,ఫౌండేషన్ ఫర్ ఏకాలాజికల్ సెక్యూరిటీ ఎఫ్.ఈ.ఎస్,సంస్థ ప్రతినిధిభక్తర్వలిమాట్లాడుతూ ఎఫ్.ఈఎస్ అనే సంస్థ 2001లో స్థాపించబడింది. స్వచ్ఛంద, లావాపేక్షలేని సంస్థగా కొనసాగు తుంది, భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో గ్రామీణ మరియు అటవీ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ సంబంధించిన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తుంది, ఎఫ్.ఈ.ఎస్ సంస్థ ప్రధానలక్ష్యాలుభూమి, అడవులు, నీటిసంరక్షణ, పాడైపోయిన భూములను పునరుద్ధరించడం,మహిళలో అట్టడుగువర్గాల భాగ స్వామ్యం పెంచడం, ముఖ్య ఉద్దేశమని, ఇప్పటివరకు ఎఫ్.ఈ.ఎస్ సంస్థ 36 లక్షల ఎకరాలకు పైగాభూమిని పునర్దరించడంలో భాగస్వామ్యం అయ్యింది అని తెలియజేశారు,దీనిలో భాగంగానే ప్రస్తుత గ్రామాల్లో గ్రామాలకు అవసరమయ్యే వనరులు ఏ విధంగా ఉపయోగిం చాలి, గ్రామాభివృద్ధికి ఎలాపాటుపడాలి, వనరులు ఎలా పెంపొందిం చుకోవాలి, అనే అంశాల పైన ఇక్కడ చర్చించు కోవడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎఫ్,ఇ,ఎస్ అధికార ప్రతినిధి భక్తర్ వలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కురుకుంట పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి, చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్, సర్పంచులు, డిప్యూటీఎంపీడీవోలు, పంచాయతీ కార్య దర్శులు, సంస్థ ప్రతినిధులు, సదాశివ,స్నేహేష్,ధనశేకరన్ తులసి పాల్గొన్నారు.

## తాటిచెర్ల రైతులకు యూరియా పంపిణీ

**అనంతపురంరూరల్,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

అనంత రూరల్ మండలం తాటిచెర్ల గ్రామాలలోని రైతులకు యూరియా పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారి వెంకట కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో వెంకట కుమార్ మాట్లాడుతూ బుధవారం తాటిచెర్ల గ్రామంలో ని 140 మంది రైతులకు 280 బస్తాల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. యూరియా అవసరమైన రైతులందరికీ పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మురళీకృష్ణ రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

## 30లోపు పంట నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ



సమావేశంలో మాట్లడుతున్న జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజల్లో రైతులు సాగుచేసిన పంటలను సెప్టెంబర్ 30 తేదిలోపు సంబందిత గ్రామ సచివాలయంలోని నమోదుచేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు.బుదవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని రేకులకుంట గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ రైతులు తమ పొలంలో వేరుశనగ,కంది,ఆముదం,వరి,మెక్కజొన్న మొదలగు వ్యవసాయ పంటలే కాకుండ ఉద్యానపంటలయిన అరటి,చీని,దానిమ్మ,అల్లనేరేడు మొదలగు పంటలతోపాటు ఆకుకూరలు కూరగాయలు, పూలు మొదలగు సాగుచేసిన పంటలను రైతుకు తమ గ్రామంలోని రైతుసేవాకేంద్ర సహాయ కులను కలసి నమోదు చేసుకోవాలన్నారు. కృషివిజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరి మాట్లడుతూ కొన్ని గ్రామాల రైతులకు మొక్కజొన్న విత్తే పరికరాలను రబి సీజన్లో గ్రూపు కింద రైతులకు ఉచితంగా ఉద్దులు,మొక్కజొన్న,విత్తనాలను సరఫరా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,గ్రామ ఉద్యాన సహాయకురాలు విజయశాంతి,గ్రామ రైతులు తదితిరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు




క్రీడల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు 5 మంది 69వ ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా స్థాయి ఈతల పోటీల్లో ఎం.రేవంత్,డి.థామస్,రగ్బీ పోటీల్లో ధనుంజయ,వుషు (మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో వి.ధనుష్,వి.గౌతమ్,లు మంచి ప్రతిభ ప్రదర్శిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌నారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి తెలిపారు. అనంతరం పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ విద్యార్థులను,తల్లిదండ్రులను పాఠశాల సిబ్బందిని అభినందించారు.

## ధర్నాను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఈ నెల 25న విజవాడలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోదక చట్టాన్ని రక్షించాలి 41 నోటీసులతో పేరుతో స్టేషన్ బెయిల్ ఇవ్వరాదని పరిహారం ఇవ్వాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ధర్నాను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధనయక్షులు ఓ నల్లప్ప పిలుపునిచ్చారు. బుదవారం ఈ సందర్బంగ విలేకర్ల సమావేశంలో వారు మాట్లడుతూ దేశవ్యాప్తంగా దళిత,గిరిజనులరక్షణ కోసం వచ్చిన ఉద్యామాల ఒత్తిడితో కేంద్రం ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోదక చట్టం 1989 లో చేసింది.1995 వరకు చట్టం అమలుకు రూల్సు రూపొంఇంచక పోవడంవల్ల అలస్యం అయింది.ఈ చట్టాన్ని మరింత పకడ్బందీగా 2015లో సవరణ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు జి. వెంకటేష్, నగర అధ్యక్షులు జీవరత్నం జిల్లా నాయకులు నాగేంద్ర, ఆంజనేయులు, పుల్లన్న పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామానికి ప్రజలు సహకరించాలి


**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీ లో నివసించే ప్రజలందరూ తడి పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి సహకరిం చి గ్రామానికి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని డి ఎల్ పీ ఓ విజయ్ కుమార్, ఎంపీడీవో దివాకర్ కోరారు. కురుకుంట గ్రామంలో పంచాయతీ కార్మికులు చేపడు తున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డి యల్ పీ ఓ విజయ్ కుమార్,ఎంపీడీఓ దివాకర్, గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తో కలసి ఉదయాన్నేవెళ్లిపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడం జరుగుతుందన్నారు. అనంతరం డిఎల్పిఓ విజయ్ కుమార్, ఎంపీడీఓ దివాకర్ కార్యదర్శి సర్దార్ వలి తో కలిసి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలోపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు,బాలింతలకు అవగాహన సదస్సు



పోషక ఆహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కురుగుంట పిహెచ్‌సి హాస్పటల్‌లో గర్భవతులను, బాలింతలను, ఇతర తల్లులను సమావేశపరచి ప్రతిసంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న పోషణ మాహ2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం తల్లులకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16వ వరకు ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఈ "పోషణ మాసోత్సవ" కార్యక్రమాలు జరుగుతాయని అందరూ పౌష్టికాహారం గురించి అవగాహన సదస్సులో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రమోహన్, మరియు మండల ఎంపీపీ వరలక్ష్మి, గ్రామ సర్పంచ్, మెడికల్ ఆఫీసర్ మనోజ్ సారు వారు మరియు వారి సిబ్బంది, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఝాన్సీరాణి, లీలావతి, భారతి, జ్యోతి మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ప్రతిరోజూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు పిల్లలు తీసుకోవలసిన పౌష్టికాహారం ఆకు కూరలు, కూరగాయలు,పండ్లు మరియు వాటి పౌష్టిక విలువలు మరియు అంగ న్వాడీలో అందించే పౌష్టికాహారం సక్రమంగా ఎవరి ఫుడ్ వారే తీసుకోవాలని తల్లులకు "పౌష్టికాహార ప్రదర్శనశాల" పెట్టి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ శిరీష, నాగరత్న, విజయలక్ష్మి, హెల్పర్ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



తహసిల్దార్ కార్యాలయంలో విశేష పూజలు దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహం,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామారావుల ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు సందర్భంగా భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలు వేసి విశేష పూజలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయములో ఆర్ఐ విన్సెంట్



ఎంపీడీవో కార్యాలయంలో విశేష పూజలు దృశ్యం

పాల్, మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య, ఏపీవో శివన్న మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మరియు ఎంపీడీవో మాట్లాడుతూ విశ్వకర్మ అంటే హిందూ పురాణాల్లో సృష్టికర్త, దేవతల వాస్తు శిల్పి, ఆయనను దేవ శిల్పి దైవక సృష్టికర్తగా హిందువులు కొలుస్తారు. భగవాన్ విశ్వకర్మ పేరుతో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన అనే పథకాన్ని సెప్టెంబర్ 17వ తేదీ 2023న కుల వృత్తుల వారిని ప్రోత్సహించడానికి ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ప్రతి ఏటా సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని విశ్వకర్మ పూజను దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దైవిక సృష్టికర్త విశ్వకర్మను విశ్వానికి సృష్టికర్త, దైవిక ఇంజనీర్ గాకళాకారుడుగా భావిస్తారు. నిర్మాణాలలో ఆయన ద్వారక నగరం ఇంద్రప్రస్తాన రాజధాని నిర్మించారని, దేవతలకు దివ్యమైన ఆయుధాలు తయారు చేశారని పురాణాలు చెబుతున్నాయి. స్తపత్య వేదం యాంత్రిక శాస్త్రం మరియు వాస్తు శిల్పానికి సంబంధించిన స్థపతీయ వేదాన్ని రచించింది విశ్వకర్మనేని ప్రజలు బలంగా నమ్ముతారు. ప్రాముఖ్యత కళాకారులు ఇంజినీర్లు కార్మికులు శిల్ప కళాకారులు ఈ పండుగను నిర్వహిస్తారు. ఈ విశ్వకర్మ యొక్క ప్రయోజనాలు ఈ పథకం కింద చేతివృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఆధునిక సాధనాలు క్రెడిట్ మార్కెట్ పద్ధతి డిజిటల్ ట్రాన్సక్షన్లకు ప్రోత్సకాలు అందిస్తారు. విశ్వకర్మ కులస్తులు స్వర్ణకారులు కంసలి, వడ్రంగులు కమ్మర్లు తాపీ మేస్త్రీలు వంటి తదితర 18 రకాల వృత్తుల కార్మికులకు అందిస్తారని తహసిల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మారుతీ ప్రకాష్, సర్వే డిప్యూటీ తహసిల్దార్ యూనస్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలో చేరిక

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానిస్తున్న దృశ్యం

గుత్తి మండలం రాజాపురం గ్రామానికి చెందిన దాదాపు 30 మంది వైకాపా పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచు విజయలక్ష్మితో పాటుగా కేశవులు, మల్లికార్జున, రంగస్వామి, నాగరాజు, అంజి, ఈశ్వరయ్య, వెంకటేశు, పార్వతి, శిరీష, రామానాయుడు, రాము, కృష్ణంరాజు, తదితరులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జయరాం వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధితో చిన్నారి మృతి

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



చిన్నారి మరణించిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌లో నివాసముంటున్న వెంకటరమణ, మౌనిక దంపతుల కుమారుడు హర్షిత్ (2) బుధవారం డెంగ్యూ వ్యాధితో మృతి చెందాడు. వారం రోజుల క్రితం చిన్నారికి జ్వరం రావడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం అతడిని కర్నూల్‌కు తరలించగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. తదుపరి హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆ చిన్నారి అక్కడే మృతి చెందాడు. కాగా ఇప్పటిదాకా ముగ్గురు చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి మరణించినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, వైద్య సేవలను అందుబాటులో వుంచాలని ప్రజలు కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### - మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నేటి సమాజంలో ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో బుధవారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ గుత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గుత్తి కోటను చివరిగా పరిపాలించిన మురహరిరావు ఘోర్పడే మనవడు ఇంద్రజిత్ ఘోర్పడే రచించిన గుత్తి కోట చరిత్ర వారసుల గ్రంథాన్ని గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి కమిషనర్ జబ్బార్‌మియాకు అందజేశారు. గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కమీషనర్‌ను కోరారు. అనంతరం కోట పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ సలహాదారుడు మాకం రంగనాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మున్సిపల్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



గుత్తి కోట చరిత్ర పుస్తకాన్ని కమీషనర్‌కు అందచేస్తున్న దృశ్యం

## సత్యమ్మ ఆలయ నిర్మాణానికి కొండూరు వేణుగోపాల్‌రెడ్డి రూ.లక్ష విరాళం



విరాళం అందచేస్తున్న కొండూరు వేణుగోపాల్‌రెడ్డి

**లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని మామిడిమాకుల పల్లిలో పునర్నిర్మిస్తున్న సత్యమ్మదేవి ఆలయానికి కొండూరు వేణుగోపాల్‌రెడ్డి బుధవారం లక్ష రూపాయలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తాను ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలను అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, గ్రామ పెద్దలు వెంకట్‌రెడ్డి, శ్రీరామరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బిజెపి నాయకులు

**లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను బుధవారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి బస్టాండ్‌లో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని తనదైనశైలిలో ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదిమూర్తి, ప్రధాన కార్యదర్శులు నాగభూషణ, ఎస్.నరసింహమూర్తి, జిల్లా నాయకులు గోవింద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆనందప్ప, గిరింద్ర, గోపాల్, రవిశంకర్, మూర్తి, యువమోర్చా మండల అధ్యక్షులు బి.రాజు, ఈశ్వర్‌ప్రసాద్, అవినాష్‌రెడ్డి, పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్‌ఐవీ/ఎయిడ్స్, టీబీ అవగాహన కార్యక్రమం

### -రిడ్స్-కళ్యాణదుర్గం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన హెచ్‌ఐవీఎయిడ్స్, టీబీ అవగాహన కార్యక్రమం దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం హెచ్‌ఐవీ/ఎయిడ్స్, టీబీ అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, రిడ్స్-కళ్యాణదుర్గం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అధ్యక్షత వహించగా సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ/ఎయిడ్స్, క్షయ వ్యాధికి గల సంబంధం, సుఖ వ్యాధులు, చికిత్స, కండోమ్ యొక్క ఉపయోగాలు, హెచ్‌ఐవీ/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్‌టీ మందులు, ఏపీఎస్‌ఏసీఎస్ యాప్, టోల్ ఫ్రీ నంబర్ 1097 తదితరాల గూర్చి వివరించారు. డ్రగ్స్ వాడకంవల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిడ్స్-పీయూ-2 కళ్యాణదుర్గం ప్రాజెక్టు మేనేజర్ మహేష్, ఐసీటీసీ కౌన్సిలర్ రవిప్రసాద్, ఎల్‌డబ్ల్యూఎస్ డీఆర్‌పీ రమేష్, సిబ్బంది కిరణ్‌కుమార్, ఏఎన్ఎం వరలక్ష్మి, రిడ్స్ సిబ్బంది షకీలా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**బూదగవి గ్రామంలో....**మండల పరిధిలోని గ్రామంలోని సచివాలయంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుధవారం హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై అడ్డకసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ రమేష్ యాదవ్ హెచ్‌ఐవీ/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాలని జాగ్రత్తలు, మందులు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జోనల్‌సూపర్‌వైజర్ శ్రీరాములు, లింక్‌వర్కర్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్' వైద్య శిబిరం

### -మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు



రాకెట్లలో జరిగిన స్వస్త్ నారి-సశక్త్ పరివార్ వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో బుధవారం 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్' వైద్య శిబిరం ప్రారంభమైంది. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయకులు మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాయని వైద్య శిబిరం అక్టోబర్ 2 వరకు జరుగుతుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు మహిళలు రక్తహీనత, పోషకాహార లోపం, మధుమేహం, అసంక్రమిత వ్యాధులు, రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్ తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రమేష్, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, హిమబిందు, హెబ్షిబా, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

**కంబదూరు ,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు బెస్త రవీంద్ర

విద్యుత్ షాక్ తగిలి రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కంబదూరు మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మండల కేంద్రానికి చెందిన బెస్త రవీంద్ర అనే రైతు పొలం పనులకు వెళ్తుండగా చేతికి అందే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు రైతు తలకు తగలడంతో అతను విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు. గమనించిన పొలం ప్రక్కన ఉన్న రైతులు అతన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ తీగలు నేలకు వాలుతున్నాయని రైతులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవడంలేదని రైతులుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రేమ వివాహం.

### తెదేపా నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకు ల గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఒకటైన నూతన జంట.



ప్రేమ వివాహం జరిపిస్తున్న తెదేపా నాయకులు.

**రొద్దం. సెప్టెంబర్ 17 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని నల్లూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో గత నాలుగేళ్లగా టి మంజునాథ్ కె ముద్దుగంగా ప్రేమించుకుంటున్నారు వారి తల్లిదండ్రులకు విషయం తెలిసి ప్రేమ వివాహాన్ని తిరస్కరించారు చేసేదిలేక ప్రేమికులు పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించిగా తెదేపా నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ పెద్దలు ప్రేమ జంట తల్లిదండ్రులను ఒప్పించి రొద్దం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ రుద్రపాదశ్రమం ఆలయంలో బుధవారం ప్రేమ వివాహం జరిపించారు అమ్మాయి తల్లిదండ్రులు పార్వతమ్మ గంగయ్య అబ్బాయి తల్లిదండ్రులు లక్ష్మమ్మ నాగరాజులు ప్రేమ జంటను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు రొద్దం నరసింహులు చిన్నప్పయ్య చంద్రమోళి వెంకట్రామిరెడ్డి నరహరి చంద్రశేఖర్ గోపాల్ హనుమంతరాయుడు చలపతి ఈశ్వరయ్య జిల్లా ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మంజునాథ్ రామాంజనేయులు పాల్గొన్నారు

## గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యం.



గర్భవతులకు పౌష్టికాహారం అందజేస్తున్న డా బానురేఖ, సూపర్వైజర్ ప్రశాంతి.

**కనగానపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి ఆధ్వర్యంలో పోషణ మాసం 17/09/2025 నుండి 16/10/2025 నెలపాటు ప్రతి అంగన్వాడీ సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి తెలిపారు.అందులో భాగంగా మండల కేంద్రంలోని పి హెచ్ సి నందు పోషణ మాసం కార్యక్రమాన్ని డాక్టర్ భాను రేఖ ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని వారికి సూచించారు. అనంతరం గర్భవతులకు ,బాలింతలకు, పిల్లలకు వారి చేతుల మీదుగా పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, అనిత, రమాదేవి, ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఎన్ జి జి వో జిల్లా అధ్యక్షున్ని సత్కరించిన వైఎస్ఆర్ టి ఏ నాయకులు

**పుట్టపర్తి (కల్చరల్), సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా నూతన ఎన్ జి జి ఓ ఎస్ అధ్యక్షునిగా నియమితులైన లింగా రామ్మోహన్ను వైఎస్ఆర్టిఏ సత్య సాయి జిల్లా శాఖ అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు. అలాగే నూతన జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.వి. రమణారెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ,రాజగోపాల్, కృష్ణప్ప, ప్రకాష్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , శంకర్ , శంకర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి, సుధాకర్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్వస్త నారి సశక్త్ పరివార్ కార్యక్రమం ప్రారంభం



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు

**చిలమత్తూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు స్వస్త నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వతేదీ వరకు ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యమైన మహిళ బలమైన సమాజం ఏర్పరుచుటలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. వైద్యాధికారి నీకేష్ మాట్లాడుతూ మహిళలకు వైద్యపరీక్షలు, ఆరోగ్య సేవలు, బిపి, సుగర్, క్యాన్సర్, అనీమియా, టిబి, సికిల్ సెల్ అనీమియా తదితర ఆరోగ్య సమస్యలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, ఆయుష్ డాక్టర్ రోజా, సిహెచ్ఓ జయచంద్రకుమార్, పర్యవేక్షక సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణులకు అండగా ఉంటాం..

### కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం, భవనం మంజూరుకు కృషి ఎమ్మెల్యే సురేంద్రబాబు



ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానిస్తున్న విశ్వకర్మ సంక్షేమ సంఘం నాయకులు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలోని విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటామని, కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం, అమ్మవారి విగ్రహం ఏర్పాటు కోసం స్థలం, కమ్యూనిటీ భవనం మంజూరు కృషి చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఆహ్వానం మేరకు విశ్వకర్మ జయంతి, విశ్వకర్మ యజ్ఞంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంక్షేమ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు.. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. విశ్వ కర్మ సోదరులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పిజిఆర్ఎస్, ఏపీ సేవ పోర్టల్ మీ సేవ, మ్యుటేషన్లు, హౌస్ సైట్ అప్లికేషన్లు, రీసర్వే, భూ సేకరణ, సివిల్ సప్లయిస్, రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వే ఎడి, సిఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏపీ సేవా, మీసేవా సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రీ సర్వే అంశాలపై దృష్టి సారించి వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్లనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు



తనిఖీ దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిలో వాహనాలను తనిఖీని ఎస్సై ఇషాక్ భాషా,ఎ ఎస్ ఐ లు రామాంజనేయులు, రమణ లు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు ఆటో రిక్షాలు ,ఆటో క్యాబ్ లు తదితర వాహనాలను తనిఖీ చేశారు, ద్విచక్ర వాహనాలు దారులు ఆర్సి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని, తప్పక హెల్మెట్లను ధరించాలని, ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. వాహనాలకు సంబంధించినటువంటి డాక్యుమెంట్స్ లను ప్రక్కగా ఉంచుకోవాలని, లేనిపక్షంలో వాహనాలను సీట్ చేస్తామని తెలియజేశారు, అదేవిధంగా, వాహనాల డ్రైవర్లు రోడ్డు నిబంధనాలను పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చెత్తాచెదారంకు నిలయం పాత పోలీస్ స్టేషన్

**కనేకల్లు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



చెత్తాచెదారంతో నిండి ఉన్న పాత పోలీస్ స్టేషన్

గతంలో కళకళలాడే పోలీస్ స్టేషన్ నేడు చెత్తాచెదారంతో పాడుబడి పోయింది ఈ పోలీస్ స్టేషన్ ను ఒక చెత్త చదారానికి నిలయంగా మారింది మండల కేంద్రం నడి మధ్యలో ఉన్న పాత పోలీస్ స్టేషన్ చెత్త చెదారంతో నిండిపోయింది దీనిలో కొంతమంది అసంగాహిక కార్యకలాపాలు పాల్పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఎంతో విలువైన ఈ పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకునేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఊడే గోళం రోడ్డుకు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన తర్వాత స్థానికుల అభ్యర్థన మేరకు యధావిధిగా ఇద్దరు కానిస్టేబుల్ పెట్టి కొద్ది రోజులు పోలీస్ స్టేషన్ ని నడిపారు. తర్వాత వదిలివేయడంతో యధావిధిగా పోలీస్ స్టేషన్ మూతపడింది. అధికారులు ఇకనైనా దీనిపైన స్పందించి వేరే ప్రభుత్వ ఇతర వాటి పనులకు ఉపయోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## చికిత్స పొందుతున్న బాధితునికి పరామర్శ

**బత్తలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



చికిత్స పొందుతున్న వెంకటరమణను పరామర్శిస్తున్న బయపరెడ్డి

మండలంలోని వెంకటగారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు, మాజీ స్టోర్ డీలర్ ఆదెప్పకుమారుడు వెంకటరమణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అనంతపురంలోని ఆదిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న బత్తలపల్లి మండల వైఎస్సార్సీపీ మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధితుడితో మాట్లాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట పార్టీ నేతలు భాస్కరెడ్డి, బోయపాటి సూర్యనారాయణ, బండి ఆదినారాయణ, నరేంద్ర. ఆక్కిం ముసలప్ప తదితరులు ఉన్నారు.

09ATP27_09ATP27.qxd 17-09-2025 PM 11:28 Page 1



## నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ



స్థానిక ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపి చేస్తున్న బిజెపి నాయకులు

**తాడిమర్రి సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)**

మండల వ్యాప్తంగా బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కేక్ కట్ చేసిరోగులకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి, ఆర్వేటి గంగాధర్, సదాశివుడు, దాసరి రామాంజనేయులు, గొంగటి రమేష్, పుల్లయ్య, చంద్ర, సీనయ్య, కొంక నాగేంద్ర తోపాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న సింగిల్ విండో అధ్యక్షుడు

**గుడిబండ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రహమతీయ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, జడ్పిటిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు సంధారాఘవ చౌడేశ్వరి ఆలయానికిరూ.50వేల విరాళం...!



చౌడేశ్వరి ఆలయానికి రూ.50 వేలు విరాళాన్ని అందజేస్తున్న సంధా రాఘవ

**ధర్మవరం, సెప్టెంబరు 17ప్రభాతవార్త**

ధర్మవరంలోని శాంతినగర్ లో వెలసిన అభీష్టం చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి చేనేతప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ రూ.50వేల విరాళాన్ని అందజేశారు. బుధవారం ఆలయకమిటి సభ్యులు, శాం తినగర్ వాసులు సంధారాఘవ వద్దకు వెళ్లి ఆలయ అభివృద్ధికి మీవంతు సహ్నాయ అందించాలని కోరడంతో ఆయన, సోదరుడు సంధారవీంద్రలు వెంటనే రూ.50వేలనగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు గోపీ, చింత పెద్దమునిస్వామి, పోలా లక్ష్మీరంగయ్య, మాదవన ఓబులేశు, గోపాల్, చింతా బాస్కర్, జిలకర కిష్ట, దాసరి నాగేంద్ర, మద్దన మోహన్. టీడీపీ 3వ వార్డు ఇన్చార్జ్ మేకల లోకేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏ.ఆర్. డి ఎస్ పి శ్రీనివాసులు ఇతర పోలీసు అధికారులతో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ .డీఎస్పి మాట్లాడుతూ..విశ్వకర్మ జయంతిని ఒక పండుగగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో, ఏవో సుజాత, సూపరిండెంట్ సరస్వతి, ఆర్ ఐ లు వలి, మహేష్, ఆర్.ఎస్.ఐలు వీరన్న వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ప్రసాద్, ఏఎస్ఐ శ్రీరాములు, షౌకత్ వలి,డిపిఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ, ఆర్ జె డి...

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను డిఐఈఓ చెన్నకేశవులు, ఆర్జెడి సురేష్ బాబు బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో వారు మాట్లాడుతూ ఆధునిక విద్యా విలువలను పెంపొందిస్తూ విద్యార్థినీలకు అవగాహన కలిగించేలా బోధన విలువలు పాటించాలని తెలిపారు. గతంలో కన్నా మిన్నగా ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలను సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనిత వాణి, రామాంజనేయులు రెడ్డి, తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



అధ్యాపక బృందంతో సమావ్నేశ నిర్వహిస్తున్న విద్యాధికారులు

## కౌన్సిలర్ భర్త పై హత్యాయత్నం కేసు.. అరెస్ట్

**హిందూపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలోని బాపూజీ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ చిన్నమ్మ భర్త, గతంలో వైసీపీలో కీలక పాత్ర పోషించిన సీఎన్పీ నాగరాజును వన్ టౌన్ పోలీసులు బుధవారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. వన్టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు తెలిపిన మేరకు.. తెలుగుదేశం పార్టీకి చెందిన యుగంధర్ చింటూ పై మంగళవారం కత్తితో చంపేందుకు ప్రయత్నించాడన్న ఫిర్యాదు మేరకు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. టిడిపి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్నాడన్న కారణంగా చింటూ పై హత్యాయత్నం చేసినట్లు అభియోగం. ఇదిలా ఉండగా రాయలసీమ ఐజిగా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత హిందూపురం వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జిగా ఇక్బాల్ ఇక్కడ ఉన్న సమయంలో సీఎన్పీ నాగరాజు దూకుడుగా వ్యవహరించారు. అయితే రాష్ట్రంలో అధికారం మారడం, వైయస్సార్సీపి నుంచి కూడా సీఎన్పీ నాగరాజు ఇటీవలే సస్పెన్షన్ కు గురయ్యారు. రాజకీయాలు ప్రతికూలంగా ఉన్న నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న తర్వాత పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

-మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు



ఉరవకొండలో విశ్వకర్మ జయంతి సందర్భంగా జరిగిన గ్రామోత్సవం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వబ్రాహ్మణ సంఘం స్థానిక మల్లేశ్వరస్వామి దేవస్థానంవద్దగల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన ట్రాక్టర్లో విశ్వకర్మ భారీ చిత్రపటాన్ని కొలువుదీర్చి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ప్రభుత్వ ఐటీఐ కళాశాల విద్యార్థులు వెంటరాగా ప్రధాన వీధుల గుండా ఈశ్వరమ్మ ఆలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ దివ్యశిల్పి అని ఆయన స్వయంభూ ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారన్నారు. పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలను నాగులు యుగాలలో నిర్మించారని సత్యయుగంలో దేవతల కోసం స్వర్గలోకం, త్రేతాయుగంలో శివుని కోసం సువర్ణలంకను, ద్వాపర యుగంలో కృష్ణుడి కోసం ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివశించడానికి మయసభలను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు జగదీష్ ఆచారి, గోపి ఆచారి, ధజుంజయ ఆచారి, బీజేపీ నాయకులు లాలెప్ప, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



**ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో...** పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డి.జె.బి.రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించి విద్యార్థులకు విశ్వకర్మ గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతయ్య, దుర్గప్రసాద్, రవికుమార్, విజయ్కుమార్, శ్రీనివాసులు, రామాంజినేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాధారణ సర్వసభ్య సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాధమ్మ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కేశవరెడ్డి, తహశీల్దారు శ్రీధర్ జడ్పీటిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అలాగే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. విద్యుత్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, రాంభూపాల్ రెడ్డి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, ఏపీఓ జగదీష్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, వైస్ ఎంపీపీ రత్నమ్మ, సర్పంచులు డియల్ యంజారేగౌడ్, రంగస్వామి, తిప్పేస్వామి, గౌరమ్మ, ఎంపీటీసీలు రామచంద్రప్ప, సురేష్, రాజన్న, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, అమరేష్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్ద కౌకుంట్ల పీహెచ్సీలో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

-ప్రారంభమైన 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ. చిత్రంలో డాక్టర్ లక్ష్మి చందన ఉన్నారు.

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పీహెచ్సీలో బుధవారం 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్' మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభమైంది. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన మహిళలకు అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, అధిక రక్త పీడనం, గుండె జబ్బులు, క్యాన్సర్ తదితర వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన మందులను అందించారు. డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ పౌష్టికాహారం, గర్భవతులు, పిల్లలకు అందించే టీకాలు, సంక్రమిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, క్షయ, కుష్ఠు, అతిసార తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో అరుణకుమారి, సూపర్వైజర్ నాగరత్న, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఎంఎల్హెచ్పీలు పవన్కళ్యాన్, జ్యోతి, దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ భవాని, ఫార్మసిస్టు హరిత, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, కళావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరి దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ



దేవరలో పాల్గొన్న ప్రభుత్వ విప్పు కాలువ

**కనేకల్లు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

కనేకల్లు మండల పరిధిలోని గోపులాపురం గ్రామమునందు జరిగిన దేవరలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులతోపాటు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి విచ్చేశారు వీరికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బసవరాజు నవీన్ కుమార్ ఆది గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డీలర్ సాధిక్ వలిని పరామర్శించిన టిడిపి మండల నేతలు

**శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



డీలర్ సాధిక్ భార్య భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు డీలర్ సాధిక్వలి భార్య బుధవారం 3 గంటలకు అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకుని టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సీనియర్ నాయకులు మారుతినాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, చిదానందనాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, డీలర్ చెన్నయ్య, శ్రీనివాస్ నాయుడు, వెంకటరాముడు, తలారి నాగరాజు పెరవలి గ్రామానికి వెళ్లి డీలర్సాధిక్వలిని సరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు.

## కార్పోరేట్ సెలూన్లను నిరసిస్తూ సంతకాల సేకరణ



సంతకాల సేకరణకు సంఘీభావం తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పోరేట్ సెలూన్లను నిరసిస్తూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కేవెల్ స్వామిదాస్ మాదిగ, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్షవర సంఘం అధ్యక్షుడు బెలగంటి లక్ష్మినారాయణ, నాయకులు బ్రహ్మ, శివశంకర్, రంగా, సురేంద్ర, బళ్లారి మధు, చరణ్ సాయి, పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను పట్టణంలోని ధోనిముక్కల రోడ్డులోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ స్థలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంపత్కుమార్ఆచారి, ఆదినారాయణఆచారిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మధుసూదనాచారి, సభ్యులు హరిప్రసాద్ ఆచారి, రమణాచారి, సర్వేశ్వరరావు ఆచారి, ఆదిశేషాచారి, తదితరులు పాల్గొన్నారు.

## సాయి భీమానగర్లో సిమెంటు రోడ్లు వేయించండి

-టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులుకు లయన్స్క్లబ్ ప్రతినిధుల వినతి

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని సాయి భీమానగర్లోని లయన్స్ క్లబ్ ముందున్న మట్టి రోడ్లు గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సిమెంటు రోడ్లు వేయించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులును లయన్స్ క్లబ్ ప్రతినిధులు విన్నవించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నివాసగృహంలో పయ్యావుల శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేసి శాలువాకప్పి సన్మానించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మట్టిరోడ్లు చినుకు పడితే చాలు చిత్తడిగా మారి ప్రజలు అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొందన్నారు. కాలనీలో పదుల సంఖ్యలో గృహాలతోపాటు లయన్స్క్లబ్ స్టడీ, యోగా కేంద్రం, అందులోనే నిర్వహిస్తున్న కంటి పరీక్షల కేంద్రం ఉందని నిత్యం ఇక్కడికి చదువుకోవడానికి విద్యార్థులతోపాటు కంటి పరీక్షల కోసం వృద్ధులు వస్తుంటారన్నారు. మట్టి రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో వర్షం కురిసిన సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్బాబు, సభ్యులు యేళ్ళ ప్రభాకర్నాయుడు, కొమ్మసాని బాలచంద్ర, సి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొనా న్నరు.



టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు వినతిపత్రం అందిస్తున్న లయన్స్క్లబ్ ప్రతినిధులు

## కట్టకిందపల్లిలో పట్టపగలే దొంగతనం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో బుధవారం పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కట్టకిందపల్లి గ్రామానికి చెందిన చల్లా రామానాయుడు ఇటీవలనే మృతి చెందాడు. ఆయన భార్య రామాంజినమ్మ ఒక్కరే ఇంట్లో ఉంటున్నారు. కుమారుడు రాజేష్ అనంతపురంలో డ్రిప్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం రామాంజినమ్మ ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లింది. ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న మూడు తులాలు( చైను, జత కమ్మలు, తాళిబొట్టు). రూ.28వేలు నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లో చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో గ్రామానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**అమరాపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

అమరాపురం పోలీస్ స్టేషన్ లో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా తెలిపారు. సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని కావున మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు తదితర సంఘ సంస్థల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకలు

**మడకశిర సెప్టెంబర్ 17 ప్రభాతవార్త,**



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజేపి నాయకులు

పట్టణంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మడకశిర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల ను పట్టణ సేవా పక్షోత్సవాల ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడినుండి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వరకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ ఎస్ .చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని మోదీ గారు విశ్వగురు అని ప్రపంచ దేశాలు కొనియాడుతూ ఇలాంటి ప్రధాని ఏ దేశంలో కూడా లేరని 11 సంవత్సరాల పదవీకాలంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం సేవ చేస్తూ.. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను విస్తరించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారిదని అలాగే ప్రభుత్వం కరోనా సమయం నుండి 2029 వరకు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అంత్యోదయ అన్న యోజన పథకాన్ని కొనసాగిస్తున్నారని కరోనా సమయంలో భారత దేశంలో ని 140 కోట్ల మంది ప్రజలకు కరోనా వ్యాక్సిన్ ఇచ్చి కాపాడిన గొప్ప నాయకుడని అలాగే విశ్వకర్మ యువజన ద్వారా దేశంలోనే బడుగు బలహీన వర్గాల చేతివృత్తుల చేసుకొనే వారికి పది రోజులు శిక్షణ ఇస్తూ శిక్షణ సమయంలో వారికి 15 వేల రూపాయలను ఉచ్నితగా ఇస్తూ శిక్షణ అనంతరం లక్ష రూపాయలను 25 పైసలు వడ్డీతో బ్యాంకర్ల ద్వారా ఇపిస్తున్నారని ప్రతి రైతుకు కిసాన్ సన్మానిధి నుంచి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి 2000 చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఇప్పటికే 21 విడతలను విడుదల చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని తెలిపారు అలాగే మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సేవా పక్షోత్సవాల కన్వీనర్ డాక్టర్ కె.ఆర్.వి.గుప్త, కన్వీనర్స్, బిట్ట రామలింగప్ప, ధనుంజయ్ మరియు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగయ్య గౌడ్ గుడిబండ మండల అధ్యక్షులు పలారం ఉమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగప్ప సీనియర్ నాయకులు ధర్మవరం సూరి, ఫోటో బాబు, అనంత, మెళవాయి నాగరాజు, శివకుమార్, నారాయణప్ప, సుబ్బరాయుడు, నారాయణప్ప, లక్ష్మీనారాయణ, రవీంద్ర, హరి, భాను దాస్, హంపన్న అరవింద్, రామాంజనేయులు, శివ స్వామి, పెన్నప్ప, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

## అనంతలో మెరిసిన గోరంట్ల కరాటే స్టూడెంట్స్

-రాష్ట్రస్థాయి పోటీలలకు గోరంట్ల కరాటే విద్యార్థుల ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్యం



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక గోస్విరో కరాటే అకాడమీలో మాస్టర్ రాజేష్కుమార్ వద్ద శిక్షణ పొందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి హర్షద్బాబా 78 కిలోల విభాగంలో ప్రథమ స్థాయి సాధించాడు. అలాగే వివేకానంద స్కూల్ విద్యార్థి హేమంత్కుమార్ 50కిలోల విభాగంలో ప్రథమ స్థాయి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతపురం ఆర్డీటి స్టేడియంలో నిర్వహించిన 69వ ఏపి స్కూల్ గేమ్ ఫెడరేషన్ 2025-26లో భాగంగా అనంతపురం జిల్లా తరుపున అండర్-17 కేటగిరీలో స్టేట్ లెవెల్ కాంపిటేషన్స్కు ఎంపికయ్యారని వారు త్వరలో జరుగబోవు అన్ని జిల్లాల్లో పాల్గొనే పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించనున్నారు.

## చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశం

### మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో 2017 19 మధ్య టిడ్కో పిల్ల నిర్మాణం కోసం 434 మంది లబ్ధిదారులు రూ. 500,రూ. 25,000లను మున్సిపాలిటీకి డిడి ల రూపంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే అనివార్య కారణాలవల్ల టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తాము చెల్లించిన డీడీలను తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. డి డి లు చెల్లించిన లబ్ధిదారులు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గాని సమీప సచివాలయాలలో కానీ బ్యాంకు పాసుబుక్కు వివరాలతో పాటు ఈనెల 25వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

